క్లుప్తంగా

నేటి సీఎం బస్సుయాత్రను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కొలుసు ఈశ్వరరావు

సింహాచలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేసేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని వైఎస్సార్‌సీపీ 98వ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. అడవివరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు పీఎం పాలెం వద్ద గల క్రికెట్ స్టేడియానికి చేరుకోవాలని కోరారు.

24న నామినేషన్

భీమిలి ఆర్‌డీవో కార్యాలయంలో ఈ నెల 24న మధ్యాహ్నం 11 నుంచి 1 గంట మధ్య ముత్తంశెట్టి శ్రీనివాసరావు నామినేషన్ వేస్తారని తెలిపారు. ఆ రోజు కూడా అన్ని ప్రాంతాల నుంచి నాయకులు, అభిమానులు తరలి రావాలని కోరారు. సమావేశంలో వార్డు ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు నడింపల్లి రామరాజు, ఎస్.అప్పారావు, లండ రమణ, టి.రాము, కిరణ్, కాశి సాయి, బోర కృష్ణారెడ్డి, గుడ్ల గురునాథరెడ్డి, ఆర్.వర్మ, అక్కిరెడ్డి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

నమో శివరుద్రాయ



ఉమాచంద్రమౌళీశ్వరస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరి పాలెంలోని ఉమాచంద్ర మౌళీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామికి విశేషంగా అభిషేకాలు, పూజలు జరిగాయి. అడవివరం, విజినిగిరిపాలెం, కృష్ణానగర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పరమేశ్వరుడికి అభిషేకాలు, పూజలు చేశారు. ఉమాదేవి అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్ కృష్ణశర్మ పూజలు నిర్వహించారు.


ఐదో రోజు రెండు నామినేషన్లు



ఆర్వో శేషశైలజకు నామినేషన్ పత్రం అందజేస్తున్న జనశక్తి పార్టీ అభ్యర్థి వెంకటరమణ

పెందుర్తి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పెందుర్తి నియోజకవర్గానికి ఐదోరోజు సోమవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. జాతీయ జనశక్తి పార్టీ నుంచి ఈ.వెంకటరమణ, పిరమిడ్ పార్టీ నుంచి ఈత రోజా రిటర్నింగ్ అధికారి శేష శైలజకు నామినేషన్ పత్రాలు అందించారు.

గురుకుల వైద్య సిబ్బందికి ముగిసిన ఆన్‌లైన్ శిక్షణ



గురుకులాల వైద్య సిబ్బందితో సమన్వయకర్త రూపావతి తదితరులు

సబ్బవరం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి ఎయిమ్స్ ఆన్‌లైన్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ మేరకు ధ్రువీకరణ పత్రాలను సోమవారం ఉమ్మడి జిల్లాల గురుకుల పాఠశాలల సమన్వయకర్త ఎస్. రూపావతి అందజేశారు. స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మంగళగిరి ఎయిమ్స్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని గురుకులాల్లో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సబ్బవరం ప్రిన్సిపాల్ సత్యారావు, తాళ్లపాలెం ప్రిన్సిపాల్ గ్రేస్‌తో పాటు డాక్టర్ సురేష్, డాక్టర్ కన్నంనాయుడు, డాక్టర్ రవి కుమార్, బాలాజీ, వెంకట లక్ష్మి, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

పదిలో మెరిశారు

- ప్రతిభ చూపిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- సౌకర్యాల కల్పనతో మెరుగైన ఫలితాలు



557 మార్కులు సాధించిన పెందుర్తి పాతూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి జయశ్రీకి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు



సురేష్ (575) ప్రవళ్లిక (571) యామిని (551) సాహిత్య (554) పవన్‌కుమార్ యాదవ్ (555)



అనిల్ గౌతమ్, (577) జి. వర్షిణి, (548) భువన క్రాంతి, (565) జయశ్రీ (557)

పెందుర్తి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారికి తామేమీ తక్కువ కాదని నిరూపించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 500 మార్కులు దాటి సాధించారు. ప్రభుత్వం నాడు- నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించడంతో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

పెందుర్తిలో 83 శాతం ఉత్తీర్ణత

మండలంలోని 10 జిల్లా పరిషత్, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 1127 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 948 (83శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. నరవ బీసీ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలలో 54 మందికి 53 మంది ఉత్తీర్ణత సాధించారు. 586 మార్కులతో పిక్కి వినోద్ మండల స్థాయిలో టాపర్‌గా నిలిచాడు. పోతల సురేష్ 575 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు.

- చింతలగ్రహారం జెడ్పీహెచ్ఎస్‌లో 93 మందికి 86 మంది ఉత్తీర్ణత సాధించగా.. పి.యామిని 551 మార్కులు సాధించింది.
- గొరపల్లిలో 18 మందికి 16 మంది పాస్ అవ్వగా.. లక్కోజు ప్రవళ్లిక 571 మార్కులతో సత్తా చాటింది.
- గుర్రపాలెం పాఠశాలలో 26 మందికి 25 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.గౌరీప్రియ 503 మార్కులు సాధించింది.
- నరవ పాఠశాలలో 163 మందికి 149 మంది పాస్ కాగా 577 మార్కులతో వి.అనిల్ గౌతమ్ మండల స్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచాడు.
- పెందుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో 80 మందికి 59 మంది ఉత్తీర్ణత సాధించారు. 567 మార్కులతో జి.భువన క్రాంతి ప్రథమస్థానంలో నిలిచింది.
- రాంపురంలో 23 మందికి 16 మంది పాస్ కాగా వి.హేమంత్ 509 మార్కులు సాధించాడు.
- సరపల్లిలో 55 మందికి గాను 42 మంది పాస్ కాగా 533 మార్కులతో ఎం.శ్రావణి ముందంజ వేసింది.
- చినముషిడివాడ(శాంతినగరం) పాఠశాలలో 18 మందికి 11 మంది పాసయ్యారు. ఎల్.భార్గవి 477 మార్కులు సాధించింది.
- వి.జుత్తాడలో 129 మందికి 121 మంది ఉత్తీర్ణత సాధించారు. గంట్రెడ్డి వర్షిణి 548 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.
- వేపగుంట పాఠశాలలో 149 మందికి 129 మంది ఉత్తీర్ణత సాధించారు. పెందుర్తి ప్రభుత్వ పాఠశాలలో 319 మందికి 233 మంది ఉత్తీర్ణత సాధించారు. టి.శ్రావణి 577 మార్కులతో మండలస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది.

సంస్కృతోన్నత పాఠశాలలో శతశాతం



జె.పూర్ణిమ, (533) ఎల్.సోమశేఖర్ 585 కె.దుర్గాప్రసాద్ 584 ఎం.జగన్ 583 బి.ఈశ్వర్‌చరణ్ 583



ఆర్.శ్రీహరి 582 ఆర్.గణేష్ 581 ఇమంది శ్రావణి 581 పి.యామిని, 560 ఎ.లలిత, 557

సింహాచలం : సింహాచలం దేవస్థానం సంస్కృతోన్నతపాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.భాను తెలిపారు. 41 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. 533 మార్కులతో విజె.పూర్ణిమ పాఠశాల టాపర్‌గా నిలిచింది. కె.సాయి 510 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో సింహాచలం దేవస్థానం సూపరింటెండెంట్ విక్రమ్, హెచ్ఎం భాను, ఉపాధ్యాయులు అభినందించారు.

గురుకుల విద్యార్థుల సత్తా

మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ బీసీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ దాసరి సత్యారావు తెలిపారు. 148 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 145 మంది ఉత్తీర్ణులయ్యారు. 585 మార్కులతో ఎల్. సోమశేఖర్ పాఠశాల టాపర్‌గా నిలిచాడు. అలాగే బి.దుర్గాప్రసాద్ 584 మార్కులు, ఎం.జగన్ 583 మార్కులు, బి.ఈశ్వర్‌చరణ్ 583 మార్కులు, ఆర్.శ్రీహరి 582 మార్కులు, ఆర్.గణేష్ 581 మార్కులు సాధించారు. 550కి పైగా 28 మంది, 500 నుంచి 550 లోపు 36 మంది విద్యార్థులు మార్కులు తెచ్చుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న సింహాచలం దేవస్థానం సూపరింటెండెంట్ విక్రమ్, హెచ్ఎం భాను

అడవివరం జెడ్పీ హైస్కూల్లో 80.3 శాతం ఉత్తీర్ణత

పదోతరగతి పరీక్షల్లో అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్ 80.3శాతం ఉతీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు తెలిపారు. 107 మంది పరీక్షలకు హాజరు కాగా 86 మంది ఉతీర్ణత సాధించారని పేర్కొన్నారు. వీరిలో 550 పైగా ఆరుగురు, 500 నుంచి 550 మార్కుల లోపు పదిమంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇమంది శ్రావణి 581 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. బి.యుగంధర్ 565 మార్కులు, పల్లి యామిని 560 మార్కులు, ఎ.లలిత 557 మార్కులు, పి.రేవంత్ 554మార్కులు ఎ.సాయిలక్ష్మి 550 మార్కులు సాధించారని తెలిపారు. కాగా గతేడాది 60 శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదు కాగా ఈసారి 80 శాతానికి పైగా ఉత్తీర్ణత నమోదైంది.

విద్యా కుసుమాలు

పెందుర్తి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సుజాతనగర్‌లోని రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 55 మంది 500 మార్కులకు పైగా సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌చార్జి ఎన్.వెంకటేశ్, సి.జి.ఎం జి.ఆర్ వసంత, జీఎం కె.రమ్య, కో ఆర్డినేటర్ సుధాలత అభినందించారు.

- పాపయ్యరాజుపాలెంలోని షిర్డీసాయి ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ వాకా చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు.
- పెందుర్తి భాష్యం పాఠశాలలో 35 మంది 550 పైగా మార్కులు, 28 మంది 500 పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల సీఈవో సత్యం, జోనల్ ఇన్‌చార్జి వెంకట్, ప్రిన్సిపాల్ వెంకట దీపిక, హెచ్ఎం టెస్సీ అభినందించారు.
- సరిపల్లిలో భాష్యం రెసిడెన్సియల్ పాఠశాలలో 154 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించారని సీఈవో కె.వెంకట్ తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.రమేష్‌కుమార్, సిబ్బంది అభినందించారు

పరవాడలో 89.5 శాతం ఉత్తీర్ణత



జి.సాయిసింధూ, (573) ఎస్.విజయ దుర్గ (571) కూండ్రపు చాందిని (572)

పాఠశాల పేరు	పరీక్షలు రాసిన వారు	ఉత్తీర్ణత పొందిన వారు	శాతం
తానాం(గురుకుల)	80	80	100
పెదముషిడివాడ (జిల్లాపరిషత్ పాఠశాల)	97	95	98
లంకెలపాలెం	111	103	93
మినమడక	12	12	100
లేమర్తి	33	31	94
దేశపాత్రునిపాలెం	42	31	74
పరవాడ(బాలురు)	91	69	76
పరవాడ(బాలికలు)	102	86	85
ధర్మారాయుడుపేట	37	32	86
వాడచీపురుపల్లి	134	127	95
ముత్యాలమ్మపాలెం	17	14	82
మెట్టపాలెం(ఆశ్రమ)	30	26	87
తానాం(ఆశ్రమ)	50	42	84

పరవాడ: మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల నుంచి 836 మంది పరీక్షలకు హాజరు కాగా 748 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 89.5 శాతంగా ఉందని మండల విద్యాశాఖ అధికారి ఎం.దివాకర్రావు తెలిపారు. వాడచీపురుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన దూడ రఘు(ముత్యాలమ్మపాలెం) 588 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తానాం గురుకుల పాఠశాలకు చెందిన పి.దివ్య 586 సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది.

- తానాం మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ బీసీ బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలలో 80 మందికిగా 80 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అప్పలనాయుడు చెప్పారు. పాఠశాలలో పి.దివ్య 586 మార్కులు, ఎస్.ఝాన్సీ 583, ఐ.చేతన 581 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ అప్పలనాయుడు చెప్పారు.

సబ్బవరంలో 81 శాతం ఫలితాలు



బి.మోన్నిత(583) జి.భాగ్యశ్రీ(563) వై.టీనా(554) ఎల్.మోనిష(569) టి.పూజిత(538)



కె.అరుణకుమారి(523) డి.హర్షవర్ధన్(541) ఎస్.నూతన శ్రీజ(538) టి.పూర్ణచంద్(530) టి.దిలీప్(530)

సబ్బవరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 430 మంది ఉత్తీర్ణులయ్యారు. 81 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. వీరిలో సబ్బవరం ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి. మోన్నిత 583 మార్కులతో మండల టాపర్‌గా, సబ్బవరం కేజీబీవీకి చెందిన ఎల్. మౌనిష 569 మార్కులతో ద్వితీయ స్థానంలో, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జి. భాగ్యశ్రీ 563 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు..

- సబ్బవరం కేజీబీవీలో 38 మందికి 38 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎల్. మౌనిష 569, టి.పూజిత 538, కె.ఎర్నమ్మ 523 మార్కులు సాధించింది.
- తవ్వవానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 27 మంది హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణులయ్యారు. వి. తేజశ్రీ 506 మార్కులు సాధించింది.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 70 మంది పరీక్షలకు హాజరు కాగా 58 మంది ఉత్తీర్ణులయ్యారు. టి. పూర్ణచంద్, టి. దిలీప్‌లు 530 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, 508 మార్కులతో జె. ప్రదీప్ ద్వితీయ స్థానంలో నిలిచారు.
- రావలమ్మపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 81 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 509 మార్కులతో ఎస్. రోహిణి ప్రథమ స్థానంలో నిలిచింది.
- ఆరిపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 మంది పరీక్షలకు హాజరు కాగా 76 మంది ఉత్తీర్ణులయ్యారు. 541 మార్కులతో డి. హర్షవర్ధన్ ప్రథమ స్థానంలో, 538 మార్కులతో ఎస్. నూతన శ్రీజ ద్వితీయ స్థానంలో, 524 మార్కులతో కె. రమ్య తృతీయ స్థానంలో నిలిచారు.



శతశాతం ఫలితాలు సాధించిన సబ్బవరం కేజీబీవీ

- సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 84 మందికి గానూ 73 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 583 మార్కులతో బి. మోన్నిత ప్రథమ స్థానంలో, 563 మార్కులతో జి. భాగ్యశ్రీ ద్వితీయ స్థానంలో, 554 మార్కులతో వై. టీనా తృతీయ స్థానంలో నిలిచారు.
- మల్లునాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 56 మంది పరీక్షలకు హాజరు కాగా 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 547 మార్కులతో ఎ. మానస లక్ష్మి ప్రథమ స్థానంలో నిలవగా, 518 మార్కులతో జి. లలిత ద్వితీయ స్థానంలో నిలిచింది.
- నంగినారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78 మంది పరీక్షలకు హాజరు కాగా 59 మంది ఉత్తీర్ణులయ్యారు. 516 మార్కులతో కె. యామిని ప్రథమ స్థానంలో, 503 మార్కులతో కె. దివ్యశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచారు.

హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన
- పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- గొల్లనారాయణపురంలో ఎన్నికల ప్రచారం
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి
- అదీప్‌రాజ్‌కు అడుగడుగునా ఘన స్వాగతం



93వవార్డు గొల్లనారాయణపురంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సింహాచలం: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది.. ఎన్నికల సమయంలో హామీలిచ్చి ఆ తర్వాత మరిచిపోయే నైజం చంద్రబాబుది అని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. జీవీఎంసీ 93వ వార్డు గొల్లనారాయణపురంలో సోమవారం సాయంత్రం అదీప్‌రాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లు పాలించారన్నారు. కులమతాలు, రాజకీయ పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. గతంలో పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి కాళ్లరిగేలా తిరిగిన పరిస్థితులు చూశామన్నారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ, వలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లామన్నారు. అమ్మఒడి , డ్వాక్రా రుణమాఫీ , సున్నా వడ్డీ రుణాలు, రైతు భరోసా వంటి పథకాలు ఇచ్చిన తమకు ప్రజలు అండగా ఉంటున్నారన్నారు. రాష్ట్రభవిష్యత్తుతో పాటు పేద ప్రజల అభ్యున్నతికోసం ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

అదీప్‌రాజ్‌కు ఘన స్వాగతం

గొల్లనారాయణపురం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అదీప్‌రాజ్‌కు ప్రజలు దారి పొడవునా ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు అందజేశారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 93వవార్డు ఇన్‌చార్జి దాసరి అన్నపూర్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు దాసరి సత్తిబాబు, వినోద్, బండి సత్తిబాబు, బి.సూరిబాబు, బలిరెడ్డి కనకరాజు, వెంకటేష్, నక్క రవి, 98వవార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు పీతల అప్పలరాజు, పీతల విష్ణు, కె. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని మహిళకు బ్రోచర్ అందిసున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

అప్పన్న పాదాల చెంత అదీప్‌రాజ్ పూజలు



తొలిపావంచా వద్ద అప్పన్న పాదాల చెంత బీ ఫాం పెట్టి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

సింహాచలం: వైఎస్సార్‌సీపీ పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్‌రాజ్ సోమవారం సింహాచలం కొండ దిగువ తొలిపావంచా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. వరాహ లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో బీ ఫాం ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం సింహగిరికి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట 95వవార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు, 98వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహా నరసింహం, పార్టీ నాయకులు పీతల అప్పలరాజు, నడింపల్లి రామరాజు, సూరిశెట్టి సూరిబాబు, ఎస్.అప్పారావు, మధురెడ్డి, జగదీష్, 93వవార్డు నాయకులు వినోద్, 94వవార్డు నాయకులు చందు యాదవ్, 96వవార్డు నాయకుడు శరగడం నరసింహమూర్తి ఉన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శనలో స్కూల్ ఆఫ్ థియేటర్స్ కళాకారులు

సింహాచలం: సింహగిరిపై జరుగుతున్న వార్షిక కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం నగరంలోని స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ బాలలు ప్రదర్శించిన బహు భాషా నృత్య ప్రదర్శన అలరించింది. అద్భుతమైన ప్రదర్శన చేసిన కళాకారులను సింహాచలం దేవస్థానం ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు సత్కరించారు. స్కూల్ ఆఫ్ థియేటర్స్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్.నగారాజ్ పట్నాయక్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు గంట్ల శ్రీనుబాబు, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్యప్రభ వాహనంపై అప్పన్న



తిరువీధిలో సూర్యప్రభ వాహనంపై సింహాచలేశుడు

సింహాచలం: సింహగిరిపై వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. నాలుగోరోజు సోమవారం స్వామివారికి సూర్యప్రభ వాహనంపై తిరువీధి విశేషంగా జరిగింది. స్వామి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామితో పాటు శ్రీదేవి, భూదేవిలను అలంకరించి సూర్యప్రభ వాహనంపై అధిష్టింపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధిని వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామిని సూర్యప్రభ వాహనంపై తిలకించి పులకించిపోయారు. అర్చకులు రాజీవ్, శ్రావణ్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6.30 నుంచి పూర్ణాహుతి, చూర్ణోత్సవం, వసంతోత్సవం, గంగధార వద్ద చక్రస్నానం, రాత్రికి మృగయోత్సవం(దొంగలదోపు ఉత్సవం) నిర్వహించనున్నారు.